# అఖండ మెజార్టీ కట్టబెట్టాలి

- హ్యాట్రిక్ ముఖ్యమంత్రిని చేయాలే..
- వ్యవసాయం చేస్తడంటే పిల్లనివ్వలే..
- నేడు రైతంటే రాజు లెక్క
- కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే మన బతుకులు అధోగతి..
- ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి
- మనోహరాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం



జీడిపల్లిలో నిర్వహించిన ప్రచారంలో మాట్లాడుతున్న ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

మనోహరాబాద్, నవంబర్ 21 : 'ఒకప్పుడు ఊర్లల్లో వ్యవసాయం చేస్తుండు అంటే పిల్లనిస్తందుకు బయపడుతుండే.. నేడు రైతంటే రాజు లెక్క చూస్తున్నరు.. వెతికి వెతికి పిల్లనిస్తున్నరు.. ఇందంతా సీఎం కేసీఆర్ వల్లే జరిగింది. రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్, కాళేశ్వరం మహా ప్రాజెక్టు, వరికి మద్దతు ధరలు పెంచి రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారు'.. అని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి పన్యాల భూపతి రెడ్డి, రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు ర్యాకల శేఖర్ గౌడ్ అన్నారు. మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లి, కూచారం, జీడిపల్లి, వెంకటాపూర్ అగ్రహారం, పాలాట, రామాయిపల్లి, లింగారెడ్డిపేట తదితర గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. ప్రతి గ్రామంలో డప్పుచప్పుళ్లు, కళాకారుల ఆటపాటలతో బీఆర్ఎస్ నేతలకు ఘన స్వాగతం పలికారు. బైక్ ర్యాలీలు, కేసీఆర్ జిందాబాద్, హ్యాట్రిక్ సీఎం కేసీఆర్ అంటూ నినాదాలతో గ్రామాలన్నీ మార్మోగాయి. ఆయా గ్రామాల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరగా, వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒకప్పుడు మనోహరాబాద్ మండలంలోని గ్రామాలు ఎట్లుండే.. ఇప్పుడెట్లున్నాయి.. సీఎం కేసీఆర్ అడగకముందే మనోహరాబాద్‌ను ప్రత్యేక మండలంగా మార్చి, మారుమూల పల్లెలు, మదిర గ్రామాలకు, గూడెంలు, తండాలకు ప్రత్యేక హోదా కల్పించి కోట్లాది నిధులు మంజూరు చేశారన్నారు. ప్రతి గ్రామంలో మహిళా భవ నం, కొత్త పంచాయతీ, లైబ్రరీ, యూత్ భవనాలు, ఇంటింటికీ నల్లా కనెక్షన్, డివైడర్‌తో సహా డబుల్‌లైన్ రోడ్లు వేయించారన్నారు. మండల కేంద్రంలోనే నూతన ప్రభుత్వ దవాఖానను నిర్మించి, మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నారన్నారు. అంతేకాకుండా 'మన ఊరు – మన బడి' కింద ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మార్చారన్నారు.

### ఉపాధి కేంద్రంగా మనోహరాబాద్ మండలం

హైదరాబాద్ తర్వాత ఉపాధి కేంద్రంగా మనోహరాబాద్ మండలాన్ని మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. నాలుగు పారిశ్రామిక వాడలను మంజూరు చేసి వందలాది అతిపెద్ద పరిశ్రమల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారన్నారు. దీంతో వేలాది మంది యువతకు, కూలీలకు ఊరు పక్కనే ఉపాధి దొరుకుతున్నదన్నారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఉపాధి లేక మనోహరాబాద్ మండలానికి వలస వచ్చి ఇక్కడ జీవనోపాధి పొందుతున్నారని గుర్తు చేశారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరుగకుండా ఒకే చోట అన్ని పనులు జరుపుకొనేందుకు మనోహరాబాద్ మండల కేంద్రంలో అన్ని కార్యాలయాలను ఒకే చోట నిర్మిస్తున్నారన్నారు. ప్రచారంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పురం మహేశ్ ముదిరాజ్, సీఎం కేసీఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్కుల మహిపాల్‌రెడ్డి, రైతుబంధు మండల కో –ఆర్డినేటర్ సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ పురం నవనీతారవి ముదిరాజ్, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు రతన్ లాల్, యూత్ అధ్యక్షుడు రాహుల్‌రెడ్డి, సర్పంచ్‌లు రేఖా మల్లేశ్, పంజాలక్ష్మి, ప్రభావతి పెంటయ్య, రేణుక, ఉప సర్పంచ్‌లు మహేందర్‌గౌడ్, వెంకటేశ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు నరేశ్ ముదిరాజ్, లక్ష్మణ్, శ్రీను, నీలగిరిగౌడ్, బాలుయాదవ్, రాజు, పెంటాగౌడ్, పంజా భిక్షపతి, శ్రీనివాస్‌గౌడ్, పల్లపు రమేశ్, నాయకులు నర్సింహాగౌడ్, ఉదయ్‌రంజన్‌గౌడ్, మంగ్యానాయక్, ఉదయ్ రంజన్ గౌడ్, విఠల్, వీరేశ్, మహేశ్, రమేశ్, శ్రీను, సాయి, నందు, యాదగిరి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో మనోహరాబాద్ మండలం కూచారంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



ప్రచారంలో మనోహరాబాద్ మండలం జీడిపల్లిలో ర్యాలీగా తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

# పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్ల పరిశీలన

**ఓటు హక్కును వినియోగించుకోవాలి : మెదక్ జిల్లా ఎన్నికల అధికారి రాజర్షిషా**

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 21 : మెదక్ నియోజకవర్గంలో ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గంలో ఎన్నికల విధులు నిర్వహించే పీవోలు, ఏపీవోలు ఈనెల 22, 24, 25వ తేదీల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. మెదక్ నియోజకవర్గంలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న వారు మెదక్ ఆర్డీవో కార్యాలయంలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఇతర నియోజకవర్గం నుంచి వచ్చి మెదక్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న పోలీసు, సెక్టోరియల్ అధికారులకు ఆనెల 23, 24, 25వ తేదీల్లో ఐడీవోసీలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని వెల్లడించారు. అనంతరం మెదక్ ఆర్డీవో కార్యాలయంలో చేసిన అకౌటింగ్ సెక్షన్‌లోని రికార్డులను పరిశీలించారు. పోటీలో గల అభ్యర్థుల ఖర్చుల వివరాల నమోదులో ఆలసత్వం వహించొద్దని ఆధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రాజేశ్వర్, తహసీల్దార్లు నారాయణ, శ్రీనివాస్, ఎన్నికల సిబ్బంది ఉన్నారు.



డిగ్రీ కళాశాలలో పోలింగ్ కేంద్రాల వివరాలు అడిగి తెలుసుకుంటున్న జిల్లా ఎన్నికల అధికారి రాజర్షిషా

# గెలుపు తథ్యం.. మెజార్టీయే లక్ష్యం

**మున్సిపల్ చైర్మన్ రాఘవేందర్ గౌడ్**



ప్రచారం చేస్తున్న చైర్మన్ రాఘవేందర్ గౌడ్, మత్స్యశాఖ డైరెక్టర్ గడప దేవేందర్

తూప్రాన్, నవంబర్ 21 : వేలాది కోట్ల రూపాయల నిధులతో గజ్వేల్ నియోజకవర్గం ఇవాళ రాష్ట్రానికే రోల్ మోడల్‌గా మారిందని, సీఎం కేసీఆర్ గెలుపు తథ్యమని, మెజార్టీయే లక్ష్యమని, తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ రాఘవేందర్ గౌడ్, జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ గడప దేవేందర్ అన్నారు. మంగళవారం తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని 4, 16 వార్డుల్లో సీఎం కేసీఆర్‌కు మద్దతుగా నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. నాటి కాంగ్రెస్ హయాంలో ఉన్న తూప్రాన్ ప్రభుత్వ దవాఖాన నేడు 50 పడకలతో కార్పొరేట్ దవాఖానను తలదన్నే రీతిలో రూపు దిద్దుకుందన్నారు. 'మనఊరు– మనబడి' తో పాఠశాలల రూపు రేఖలు మారాయని, నాణ్యమైన విద్య, వైద్యం రెండు ఉచితంగా అందిస్తున్న ఘనత బీఆర్ఎస్ సర్కారుకే దక్కిందన్నారు. కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ మామిండ్ల జ్యోతి కృష్ణ, 16 వార్డు కౌన్సిలర్ కొడిప్యాక నారాయణ గుప్తా, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు సతీష్‌చారి, ఆయా వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు



ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కౌన్సిలర్లు నారాయణగుప్తా, జ్యోతి కృష్ణ, పట్టణాధ్యక్షుడు సతీశ్ చారి

# మా పెద్ద కొడుకు పింఛన్ ఇస్తుండు

**పింఛన్ కోసం కాలినడకన వెళ్లిన వృద్ధులు**



రామాయంపేటలో కాలినడకన పింఛన్‌కు తరలివెళ్తున్న వృద్ధులు

రామాయంపేట, నవంబర్ 21 : మా పెద్ద కొడుకు కేసీఆర్ మాకు పింఛన్ ఇస్తుండు మేం పోతున్నం తెచ్చుకునేందుకు అంటు వృద్ధులు పరుగులు పెడుతూ పింఛన్‌కు వెళ్తున్నారు. పరుగులు పెడ్తున్న ఆ ముసలోళ్లను ఆపి ఎక్కడికి వెళ్తున్నారు. అవ్వా, అయ్యా అంటే తాము పింఛన్‌కు పోతున్నం.. మళ్ల ఎలచ్చన్లు వస్తే మాకు పింఛన్ ఇస్తరో ఇయ్యరో అని పోతున్నం అని తెలిపారు. మంగళవారం రామాయంపేట పట్టణంలోని ఉదయం 8 గంటలకే క్యూలైన్‌లో నిలబడి పింఛన్ తీసుకునేందుకు సుమారు 70 నుంచి 80ఏండ్ల వయస్సుగల ముసలోళ్లు చేతిలో ఆసరాగా కర్రలు పట్టుకుని పింఛన్ కోసం పోస్టు ఆఫీస్‌కు వెళ్లడం 'నమస్తే తెలంగాణ' కంట పడింది. వారిని అక్కడే కొన్ని క్షణాలు ఆపి వివరాలు తెలుసుకోగా, బీర భూమయ్య, పోచమ్మల మల్లవ్వ, వడ్ల బాలకిష్టయ్యలుగా వారి పేర్లు చెప్పి మళ్లీ పరుగులు పెట్టారు. మాకు పెద్ద కొడుకు కేసీఆర్ మా ఇంట్ల ఉన్న కొడకులు మాకు కనీసం బువ్వ పెట్టడం కూడా లేదు. మేమే పింఛన్ తెచ్చుకుని వంటచేసుకొని తింటాం. పెద్ద కొడుకోలే కేసీఆర్ నాయన నెలకు రూ. 2,016 ఇచ్చేపట్టికే ఇంకా బతుకుతున్నం. లేకుంటే ఎప్పుడు సచ్చిపోయేవాళ్లమో. ఎంతైనా నెలనెలకు పింఛన్ ఇస్తున్న సీఎం కేసీఆర్ అంటే ఆ ముసలోళ్లకు ఎంత ప్రేమో వారి మాటల్లోనే కనిపించింది.